# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 26 మార్చి 2025


## ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

✦ రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి : మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

✦ శివంపేట్ మండల కేంద్రంలో పీహెచ్. సీ , కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన





మిగతా 5లో

## పొద్దుతిరుగుడు కు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి..

### : జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,కు వినతి పత్రం



రామాయంపేట మేజర్ న్యూస్: భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా రైతుల పక్షాన నిజాంపేట,రామాయంపేట మండలాలకు సంబంధించి వరి వద్దు ఆరుతడి పంటలే ముద్దు అన్నట్టుగా రైతులు పొద్దుతిరుగుడు సాగు చేసుకున్నారని. రామాయంపేటలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందించారు. రైతుల పండించిన పొద్దుతిరుగు మద్దతు ధర కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, కార్యదర్శి మైసయ్య,రాజేశ్వర్ రెడ్డి, గోపాలకృష్ణ సుభాష్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

### : సిద్దిపేట ఏసిపి మధు




మిగతా 8లో

## స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలి

### : జిల్లా కలెక్టర్ మను చౌదరి




◆ నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేయాలి

◆ సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు

◆ పరీక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకోవాలి

◆ విషయ పరిజ్ఞానం ఉండాలి

◆ వార్తా పత్రికలు చదవాలి

◆ అక్షరాలను స్పష్టంగా రాయాలి

◆ విజయం సాధించిన వారి స్టోరీ లు చదవాలి

మిగతా 4లో

## సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

◆ 10 మంది వైద్యులకు షోకాజ్ నోటీసులు

◆ లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న నర్సులను వేరే చోటికి పంపించాలి



మిగతా 5లో



# శ్రీ చైతన్య ఒక్లీ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
## : ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి భరత్ కుమార్




దుబ్బాక మేజర్ న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య ఒక్లే విద్యాసంస్థలు 2024-2025 విద్యా సంవత్సరం పూర్తిగా అవ్వక ముందుకే నూతన సంవత్సరం అయినా 2025-2026 సంవత్సరం అడ్మిషన్స్ చేస్తున్నారని విద్యార్థులకు ఇప్పటికి పుస్తకాలు అందిస్తున్నారని అమ్మకానికి పెట్టారని వారు తెలియజేశారు. అడ్వాన్స్ టెన్త్ క్లాసులు శ్రీ చైతన్య పాఠశాలలు ఇప్పటికే చెపుతున్నారని వీటిపైన విద్యశాఖ అధికారి ఎలాంటి స్పందన లేకుండా ఉంటున్నాడని వారు తెలిపారు. గతంలో సందర్శించిన చూసి చూడనట్టు విద్యాసంస్థలపై వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. నూతన సంవత్సరం కి సంబంధించిన పుస్తకాలు ఇప్పుడే తీసుకువచ్చి విద్యార్థులకు కొనుక్కోవాలని వారు విద్యార్థులని విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్లు చేసి పుస్తకాలు తీసుకోవాలని వారు తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని వారన్నారు. దీనిపైన విద్యాశాఖ అధికారి ఎం. ఈ .ఓ. ఒక్లే. శ్రీ చైతన్య విద్యాసంస్థలు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని వారు కోరారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల ముందు ధర్నాలు నిర్వహిస్తామని మేమే దగ్గర ఉండి పాఠశాలను సీజ్ చేపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ అజయ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం అర్ ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరంలాంటిది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు అని తెలిపారు మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన పాపయ్య లబ్ధిదారునికి సిఎం సహాయనిధి చెక్కు 60 వేల రూపాయలు మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కును మంగళవారం నాడు లబ్ధిదారునికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు చేతుల మీదగా అందజేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు..బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతో చేయుతనిస్తుందన్నారు.అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అన్నారు.ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన మాకు సిఎంఅర్ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్సూర్ మాజీ ఎంపిటిసి చంద్రయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి మాజీ ఎమ్మెల్యే గజ్వేల్



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ పై సీఎం రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమ చూపుతున్నట్లు మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించడం సిగ్గుచేటు గజ్వేల్ పై ఎవరు సవతి తల్లి ప్రేమను చూపారో? ఈ ప్రాంత ప్రజలకు బాగా తెలుసు ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్ల అభివృద్ధి జరిగింది. రాష్ట్ర మంత్రిగా ఉన్న నీ నియోజకవర్గంలో ఎన్ని వేల కోట్లు జరిగిందో?చెప్పాల్సిన అవసరం ఉంది.ముఖ్యమంత్రిగా తాను అందుబాటులో ఉండకపోయినా గజ్వేల్ ప్రజలకు 24 గంటలు హరీష్ రావు అందుబాటులో ఉంటారని కెసిఆర్ చెబితే హరీష్ రావు ఏనాడు కూడా ఇక్కడి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు . సిద్దిపేటలో ఉన్న బస్టాండ్ ను కూల్చివేసి దానిని ఆరు నెలల్లో నిర్మాణం చేస్తే గజ్వేల్ బస్టాండ్ నిర్మాణం 9 ఏళ్లు పూ-ర్తయిన నేటికీ బస్టాండ్ అందుబాటులోకి రాలేదని దీనికి కారణం హరీష్ రావు కాదా ? పదేపదే పాండవుల చెరువును అభివృద్ధి చేశామని చెబుతున్న హరీష్ రావు మీ కోమటి చెరువు మాదిరిగా మా పాండవుల చెరువును ఎందుకు అభివృద్ధి చేయలేదు? సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గజ్వేల్ లో ఎందుకు జరగలేదు ? గజ్వేల్ లో ఐదు వేల మందికి డబల్ బెడ్ రూమ్ ఇస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా? గజ్వేల్ డబల్ బెడ్ రూమ్ పై చాటలో తవుడు పోసి కుక్కల కొట్లాట పెట్టినట్లు చేశారు. సిద్దిపేట మాదిరిగా ఇక్కడ ఎందుకు చేయలేదు? ఇప్పుడు చెప్పండి హరీష్ రావు గారు ఎవరు గజ్వేల్ పై సవతి తల్లి ప్రేమ చూపించారో? మీరే ఆత్మ పరిశీలన చేసుకోండి? మల్లన్న సాగర్ భూ నిర్వాసితులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. వారికి తగిన న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

# ఆట బొమ్మలే పిల్లలకు సంతోషాన్ని ఆరోగ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి
## మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య మాట్లాడుతూ.ఆట బొమ్మలే పిల్లలకు ఆనందాన్ని, సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అని అన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ వారు ఆట బొమ్మలను అందించడం అభినందనీయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.గిరి కార్ కిషన్, ఉపాధ్యాయులు దొంగల ఆయిల్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు గర్నపెల్లి ఉపేంద్ర, కత్తుల అండాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగిపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సారా వెంకటేశం



అందోల్ మేజర్ న్యూస్: జోగిపేట మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది సారా వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల ప్రకారం జోగిపేట కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా న్యాయవాది ఎస్ హెచ్ నారాయణ వర్మ సోమవారం నిర్వహించిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సారా వెంకటేశం జోగిపేట మున్సిఫ్ కోర్ట్ లో సీనియర్ న్యాయవాదులకు బార్ అసోసియేషన్ లోని సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వీఆర్ఏ వారసులకు
# నియామక ఉత్తర్వులివ్వాలి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : వీఆర్ఏల వారసులకు వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డమైన చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ,తమకు ఉద్యోగాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు.దరఖాస్తులు పట్టుకొని నెలల తరబడి ఆఫీసులో చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో 81 85ని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.మరియు పెండింగ్ లో ఉన్న జీతభత్యాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 27వ తేదీ న శ్రీపాండురంగ ఆలయ వార్షికోత్సవం



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రాయికోడ్ లోని శ్రీరుక్మిణి పాండురంగ ఆలయ 14వ వార్షికోత్సవంను ఈనెల 27వ తేదీ గురువారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు,26వ తేదీ బుధవారం ఆలయ సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించి,27వ తేదీ గురువారం ఉదయం 6.00 గంటలకు శ్రీరుక్మిణి పాండురంగడికి అభిషేకం,అలంకరణ అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో, నిండు కలశాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి,ఆలయంలో మహా హారతి చేసి తీర్థప్రసాదాల వితరణ గావించిన తదుపరి అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# రాయికోడ్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు
## ఎస్సై నారాయణ చేతుల మీదుగా ప్రారంభం




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాయికోడ్ చౌరస్తాలో మంగళవారం నాడు చలివేంద్రంను ఎస్సై నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు వేసవికాలంలో ప్రజల దాహం తీర్చేందుకు సుకుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించారు సుకుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మండల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన సభ్యులను అభినందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని రాయికోడ్ సీనియర్ నాయకులు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎస్సై నారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మాజీ సర్పంచు సతీష్ కుమార్, నాయకులు విట్టల్, లక్ష్మణ్, ఒగ్గు శ్రీనివాస్, వెంకన్న, పాస్టర్ చిన్నయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31వ తేదీ వరకు లేఅవుట్ లేని ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ కట్టాలి : మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 2,600 లేఅవుట్ లేని ప్లాట్ యజమానులు 2021లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని వారందరికీ ఈనెల 31వరకు ప్రభుత్వము గడువు విధించిందని డాక్యుమెంట్ ప్రకారం ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టవలసి ఉంటుందని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తెలిపారు ఇప్పటివరకు 184 మంది ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టుకున్నారని అదేవిధంగా 25% రాయితీని విధించిందని మిగిలిన డబ్బులు కట్టవలసి ఉంటుందని అందుకోసం పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు డిపిఓ ద్వారా లేఅవుట్ చేసుకున్న వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్న యజమానులకు ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు మీసేవ ద్వారా నేరుగా వెళ్లి మీ సేవలో డాక్యుమెంట్ ప్రకారం డబ్బులు కట్టుకోవాలని ఆయన తెలిపారు లేదా ఇంకేమైనా అనుమానం ఉంటే లేదా తెలియని ఎడల మున్సిపల్ కమిషనర్ కు సంప్రదించాలని కమిషనర్ జగ్జీవన్ పేర్కొన్నారు ఈ అవకాశాన్ని ప్లాట్ల యజమానులు తప్పకుండా సద్వినియోగం చేసుకుంటే ముందు భవిష్యత్తులో ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అందుకోసం ఈ అవకాశాన్ని వాడుకోవాల్సిందిగా ఆయన కోరారు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎల్ఆర్ఎస్ కట్టాలనీ యజమానులకు సమాచారం ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# పుల్కల్ మండలములో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



పుల్కల్ మేజర్ న్యూస్: పుల్కల్ మండల తాసిల్దార్ ఆఫీసులో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ తహసిల్దార్ కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు మరియు CMRF చెక్కులు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ,గోవర్ధన్, లక్ష్మారెడ్డి ,బోయిని శ్రీనివాస్ ,కమల్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ దిగోళ్ల దుర్గయ్య ,మాజీ సర్పంచులు ప్రభాకర్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ NUSI అధ్యక్షులు ఇమ్రాన్ పుల్కల్ మండల సిడిఆర్ యువసేన అధ్యక్షులు గాండ్ల విక్రం కోడూర్ రవీందర్, సురేందర్ గౌడ్, బాల్రాజ్, అమర్, వివిధ గ్రామాల అధ్యక్షులు ప్రభు, విట్టల్, ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన పంచాంగం ఆవిష్కరణ

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేటలోని శివాలయంలో మంగళవారం నూతన పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.. బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు కిషన్ రావు దేశ్పాండే.. ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు.. ఉమ్మడి జిల్లా అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్... బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రాయల కృష్ణ శర్మ.. రామచంద్ర చారి చేతుల మీదుగా ఈ నూతన పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో సభ్యులు సంతోష్ శర్మ.. గిరిధర్ శర్మ నాగరాజు శర్మ రామాచారి ఫణిందర్ రాము అనంతరాజు శర్మ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు.. మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మంగళవారం అందజేశారు.. పెద్ద శంకరంపేట కు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ కు ఆసుపత్రి వైద్య ఖర్చులు నిమిత్తం 60 వేల రూపాయల చెక్కును.. మండల పరిధిలోని జుక్కల్ గ్రామానికి చెందిన సంగయ్యకు సైతం 33 వేల రూపాయల చెక్కు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయ రెడ్డి.. పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. మాజీ ఎంపీటీసీలు. నాయకులు దత్తు.. సురేష్ గౌడ్.. నర్సింలు శంకర్ గౌడ్ విట్టల్ గౌడ్ వెంకట్ రెడ్డి భూమిరెడ్డి.. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది మరిపెద్ది సంజీవరెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎకగ్రీవంగా మరిపెద్ది సంజీవరెడ్డిని అధికారికంగా ప్రకటించడం జరిగిందిని ఎన్నికల అధికారి నాగరాజు రెడ్డి తెలిపారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి కోర్టు బార్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి చిలుకోటి నాగరాజు రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా జోగన్న గారి ప్రతాప్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా చిటుకుల అశోక్ సహాయ కార్యదర్శిగా మాదుగుల సంతోష్ కుమార్ గ్రంథాలయ కార్యదర్శిగా ముత్యాల భూపతిలను కమిటీలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన మరిపెద్ది సంజీవరెడ్డి మాట్లాడుతూ దుబ్బాక బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తమ తోటి న్యాయవాదుల సమస్యలను కూడా పరిష్కరించే దిశలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బి ఎస్ బాపు రావు ఆధ్వర్యంలో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భాస్కర్ రెడ్డి బైండ్ల చంద్రం కాస్తి శ్రీనివాస్ శ్రీరా%శీ% రామకృష్ణ ప్రభు కూరపాటి సంతోష్ కుమార్ బైండ్ల ప్రవీణ్ కుమార్ మహేష్ ఉపేందర్ బిక్షపతి చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం సోదరులకు తోపా పంపిణీ



మేజర్ న్యూస్,నంగునూరు: రంజాన్ పండుగను పురస్కరించుకొని నంగునూరు మధిర గ్రామమైన హుస్నేన్ నగర్ ముస్లిం సోదరులకు సిద్దిపేటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎండి లియాఖత్ మంగళవారం తోపా (బట్టలు) పంపిణీ చేశారు. పండుగ శుభవేళ తాను సంపాదించిన దానిలో కొంత పేదలకు సాయం చేయడం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి,నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్,నాయకులు అరె శ్రీనివాస్, హుస్నేన్ నగర్ కు చెందిన పెద్ద ఇమామ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వా వసు పంచాంగ ఆవిష్కరణ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : విశ్వా వసు నూతన సంవత్సరం పంచాంగ ఆవిష్కరాన్ని మంగళవారం బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ అధ్యక్షులు రామచంద్ర చారి, మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణ శర్మ, నారాయణ ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు కిషన్ రావు దేశ్పాండే, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, ఉమ్మడి జిల్లా అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ శర్మలు ఆవిష్కరించారు. ఉగాది నుంచి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో సభ్యులు సంతోష్ శర్మ, గిరిధర్ శర్మ, నాగరాజు శర్మ, రామాచారి, ఫణిందర్, రాము, అనంతరాజు శర్మ, నరసింహా రావు తదితరులున్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన శ్రీధర్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఆది శ్రీనివాస్ అన్న కు మంత్రి పదవి వస్తుందని శ్రీధర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు అన్నారు. గతంలో వైయస్సార్సీపీలో పని చేసినప్పుడు ఉన్న అనుబంధంతో తమ స్నేహం కొనసాగుతుందని శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలి.జిల్లా కలెక్టర్ మను చౌదరి

◆ నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేయాలి ◆ సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు ◆ పరీక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకోవాలి ◆ విషయ పరిజ్ఞానం ఉండాలి ◆ వార్తా పత్రికలు చదవాలి ◆ అక్షరాలను స్పష్టంగా రాయాలి ◆ విజయం సాధించిన వారి స్టోరీ లు చదవాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్ధిపేట లోని తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ మరియు కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్య అతిధిగా పాల్గొని సివిల్ సర్వీస్ ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానము, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడతాయి, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని అన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గంధగోళంగా ఉంటదని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు. యూపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్షలకు కు సిద్ధం అవలేకునేవారు. ప్రిలిమ్స్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ 3 స్టేజ్ లకు ప్రిపేర్ కావాలన్నారు. పరిక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకోనీ ప్రిపరేషన్ ప్రారంభించాలన్నారు. వీలైతే కోచింగ్ తీసుకోవడం లేకపోతె సొంతగా ప్రిపేర్ కావాలన్నారు. బట్టీ పద్ధతిలో కాకుండా విషయ పరిజ్ఞానం పెంచుకొని దానిని పరీక్షలలో ఎలా రాయాలో ప్రాక్టీస్ చేయాలన్నారు. సబ్జెక్ట్ పరిజ్ఞానం, భాష పైన పట్టు తెచ్చుకుంటే తెలుగులో నైన మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ లో రానించవచ్చని అన్నారు. ప్రతీ రోజు వార్త పత్రికలు చదువాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, తప్పులు లేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చెయ్యాలని, ఇప్పటికే విజయం సాధించిన వారి సక్సెస్ స్టోరీస్ చదువాలని, ప్రామాణిక పుస్తకాలను చదువాలని అన్నారు. స్వయంగా తాను సివిల్స్ పరీక్షకు ఎలా ప్రిపేరై మొదటిసారే ఎలా విజయం సాధించింది విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కొరకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవసరమైన బుక్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత మరియు అధ్యాపకులు







జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ మరియు టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమామహేశ్వరి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి.హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్ తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆషా వర్కర్ల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

✦ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన

దుబ్బాక మేజర్ న్యూస్: సి ఐ టి యు ఆధ్వర్యంలో ఆషా వర్కర్లు శాంతియుతంగా సోమవారం చలో హైదారాబాద్ కమిషనరెట్ ధర్నాకు వెళ్తున్న ఆషా వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తూ దుబ్బాకలో సి ఐ టి యు ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మంగళవారం రోజున నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయడం జరిగింది.అనంతరం సి ఐ టి యు దుబ్బాక టౌన్ కన్వీనర్ కంపెల్లి భాస్కర్ మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశాలకు ఫిక్స్ డ్ వెతనం 18,000/- రూపాయలు అమలు చేస్తామని హామీనిచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు. వీటి అమలు కొరకు చలో కమిషనరెట్ వెళ్తున్న ఆశాలను గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంగా అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు.ఆశాలకు ప్రమోషన్ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కారం చేయకుండా జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లను మోసం చేస్తుందని విమర్శించారు. ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని మరణిస్తే మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ఫిక్స్ ఢ్ వేతనం 18 వేల



రూపాయలను వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత పిఏఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల శ్యామల భారతమ్మ అనిత లత శారద సంతోష చంద్రకళ నాగరాణి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : రైతు కష్టానికి ఫలితం పంట. ఆ పంట చేతికొచ్చేసరికి, దాన్ని కోసుకుని లాభాలు చూసుకోవాలనుకోవడం సహజం. కానీ, సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్కు చెందిన గొల్ల సునీత మాత్రం తన పంటను పక్షులకు అంకితం చేశారు.సునీత తన 28 గుంటల భూమిలో శనగ, నల్ల కుసుమ పంటలను సాగు చేశారు. అయి-

## పక్షుల ప్రేమికురాలు సునీత పక్షుల ఆకలి కోసం పంటనే వదిలేశారు!

ంతే, పంట పెరిగి చేతికొచ్చే సమయానికి రామచిలుకలు, పిచ్చుకలు, పావురాలు నల్ల కుసుమ గింజలను తెగతింటూ కనిపించాయి. వాటిని చూసిన ఆమె హృదయం మెత్తబడిపోయింది. పక్షులు ఆకలితో ఉండకూడదనే ప్రేమతో తాను వేసిన పంటను పూర్తిగా వాటికే వదిలేయాలని నిర్ణయించుకున్నారు."ఉదయం, సాయంత్రం ఈ పక్షులు గుంపులుగా వచ్చి తింటున్న తీరును చూస్తే ఎంతో ఆనందంగా ఉంటుంది. నా కష్టం విలువైన జీవుల ఆకలిని తీర్చడానికైనా ఉపయోగపడుతుందని సంతృప్తిగా ఉంది," అని సునీత పేర్కొన్నారు.రైతులందరూ కేవలం లాభాల కోసమే కాకుండా, ప్రకృతికి, జీవజాలానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె నిర్ణయాన్ని గ్రామస్థులు, సహచర రైతులు అభినందిస్తున్నారు."పంటను పంచడం మహోన్నతమైన కార్యం," అంటున్నారు సహచర రైతులు.

## ప్రజలకు నీటి సౌకర్యాలు కల్పించడమే ధ్యేయం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని పల్వట్ల గ్రామంలో వచ్చే వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో ప్రజలు నీటి సమస్య తలెత్తకుండా ఎస్ డి ఎస్ నిధుల ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు పల్వట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి .వీరారెడ్డి రెండు బోర్ మోటర్లు పైపులు కొత్త వైరు మరియు రెండు స్టార్టర్లు ఎస్సీ కాలనీలోని ఒక స్టార్టర్ చేయించడం జరిగింది.

ఈయొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ , జగన్మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి ,మాణిక్యం మొగులయ్య రవీందర్ కళ్యాణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం అభినందించిన మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక సిటిజన్స్ క్లబ్ లో మెడికేర్ రిచ్ హాస్పిటల్,నీలకంఠ దంత వైద్యశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరం అభినందనీయమన్నారు స్థానిక మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు.క్లబ్ అధ్యక్షులు రమేష్,మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ తో కలిసి మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు మంజుల రాజనర్సు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్లబ్ సభ్యులు,వారి కుటుంబ సభ్యులు,ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్డియాలజీ,జనరల్ మెడిసిన్, సర్జన్,ఆర్థోపెడిక్,గైనకాలజీ,దంత, కన్ను,యూరాలజీ,న్యూరాలజీ వైద్య సేవలతో పాటు బి పి,షుగర్ పరీక్షలు,2డిఇకో,ఇసిజి టెస్టులు కూడా చేసి ఉచితంగా మందులు అందించినట్లు ఆమె తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సిటిజన్స్ క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు,సిటిజన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ రామ బ్రహ్మచారి,స్పోర్ట్స్ సెక్రటరీ బాలకిషన్,సభ్యులు శ్రీకాంత్, గంగాధర్,వెంకటేశ్వర్,సుదర్శన్, కృష్ణ,సూర్య ప్రకాష్,నగేష్, వైద్యులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కడవేరుగులో ఘనంగా నగర సంకీర్తన అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో మంగళవారము ఏకాదశి సందర్భంగా స్థానిక శ్రీ భవాని రామలింగేశ్వర ఆలయం కడవెరుగు వద్ద నగర సంకీర్తన లో భాగంగా గ్రామంలోని భక్తులు పాల్గొని హరే రామ హరే కృష్ణ భజన తో సంకీర్తనలు చేసినారు.అలాగే ప్రతి ఏకాదశి రోజున ఉదయం ఆరు గంటలకు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి నగర సంకీర్తన మొదలవుతుంది అని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

◆ 10 మంది వైద్యులకు షోకాజ్ నోటీసులు ◆ లాంగ్ స్టాండింగ్ లో పనిచేస్తున్న నర్సులను వేరే చోటికి పంపించాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి... ఆరోగ్య మంత్రి జిల్లా సంగారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో పలు అక్రమాలు వెలుగుచూశాయి. మంగళవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించి అనేక సమస్యలను వెలికితీశారు. వైద్యుల నిర్లక్ష్యం, హెడ్ నర్సులు లాంగ్ స్టాండింగ్ లో పనిచేయడం సిబ్బంది సమయపాలన లోపం కలెక్టర్ దృష్టికి వచ్చాయి.వైద్యుల గైర్హాజరు %-% షోకాజ్ నోటీసులుఆసుపత్రి బయోమెట్రిక్



హాజరు పరిశీలనలో పదిమంది వైద్యులు తరచూ క్యాజువల్ లీవ్ తీసుకోవడంతో పాటు విధులకు గైర్హాజరవుతున్నట్లు గుర్తించారు. వెంటనే వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆసుపత్రి సూపరిండెంట్ను ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు రాని వైద్యులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డి ఎం ఈ) కార్యాలయానికి సరెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందికి కఠిన హెచ్చరికలుక్రమశిక్షణ పాటించని సిబ్బందిపై కలెక్టర్ ఘాటుగా స్పందించారు. ఉదయం 9:15 నాటికి తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. హాజరు నిబంధనలను ప్రతి రోజు పర్యవేక్షించాలని సూపరిండెంట్కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోగుల కోసం ప్రత్యేక దృష్టిఆసుపత్రిలో రోగులకు అందుతున్న



వైద్య సేవలను పరిశీలించిన కలెక్టర్, ఇన్పేషెంట్స్కు అందిస్తున్న భోజనం, పాలు, బ్రెడ్ నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం సరఫరాలో ఏమాత్రం లోపం వద్దని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు ఇచ్చారు.వసతుల పెంపు సి ఎస్ ర్ నిధుల వినియోగం రోగుల సౌకర్యార్థం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ ర్) నిధులు ఉపయోగించి వసతి భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పరికరాల కొరతపై స్పందనఫిజియోథెరపీ కేంద్రం, దంత వైద్య విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అవసరమైన పరికరాల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.

బాధ్యత లేని వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు" అని కలెక్టర్ వల్లూరు క్రాంతి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ అనిల్ కుమార్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ను ముట్టడించిన జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ భాను చిబ్ గారి పిలుపు మేరకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి గార్ల సూచన మేరకు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడిశివచరణ్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈరోజు యు-వజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో డిల్లీకి బయలుదేరి పార్లమెంట్ ముట్టడించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ జనగామ జిల్లాయు-వజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు. చెట్కూరి కమలాకర్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉ ద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం



చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరబోయిన ప్రకాష్ చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆరుట్ల వినీత్ బాబు జనగామ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేయాలి

✦ రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి : మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్
✦ శివంపేట్ మండల కేంద్రంలో పీహెచ్. సీ , కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలన

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు పెంచేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది కృషి చేయాలని, రోజువారి మెనూను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా శివంపేట మండలంలో దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతి నెలా ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్ లలో అవుతున్న ప్రసవాల పై వివరాలు. కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని వివరించారు.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు., పురుషుల వార్డ్ లను కలెక్టర్ సందర్శించి రోగులను పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు,.ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు.,అనంతరం మండలంలో కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు ముందుగా విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి స్టోర్ రూమ్ లో పప్పు దినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయానుగుణంగా రుచికరమైన పోషకాహారాన్ని



విద్యార్థినిలకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు , అనంతరం తరగతి గదులలో విద్యార్థినిల విద్య సామర్థ్యాలను ప్రశ్నలతో జవాబులతో పరీక్షించారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో సమాజం బాగుపడుతుందని తెలిపారు.ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కస్తూరిబా గాంధీ విద్యాలయం పరిశుభ్రతకు, విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయం మున్సిపల్ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో ఉన్న పాత గ్రామ-పంచాయతీ భవనాన్ని మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భవనాన్ని పరిశీలించారు. ఎక్సైజ్ శాఖ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని -ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్ ,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి ,ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ ,సత్యనారాయణ ,ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్

## వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ



మేజర్ న్యూస్,నంగునూర్: ఎమ్మార్పీఎస్ మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా పని చేసిన నంగునూరు మండలం నర్మెట కు చెందిన గంధ మల్ల యాదగిరి (40) మంగళవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అతని కుటుంబాన్ని పరామర్శించి పాడే మోసి అంత్యక్రియలో పాల్గొన్నారు.యాదగిరి కి భార్య జ్యోతి ఉన్నారు.అందరి తో కలగొలుపుగా ఉ న్న యాదగిరి ఆకస్మికంగా మృతి చెందడంతో పలువురు కంటతడి పెట్టారు.వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా , మండల స్థాయి నాయకులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిపై కన్ను

**- మళ్లీ కొనసాగుతున్న విక్రయాలు - ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం : ఆర్ ఐ రఘునాథరెడ్డి**



అమీన్ పూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని బొమ్మను కుంట గ్రామ శివారులోని సర్వేనెంబర్ 30/2 ప్రభుత్వ భూముల్లో కొంతమంది బడా బాబులు, కబ్జాలు చేసి 60 గజాల ప్లాట్లు నిర్మించి అమాయకులకు కట్టు పెడుతున్న వైనం,పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూములపై కన్నేసిన బడా నాయకులు, కోర్టు పరిధిలో ఉన్న సర్వే నంబర్ 30/2 భూములను టార్గెట్ చేస్తూ రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతూ అమాయకులకు అమ్ముతున్న వైనం, మెడికల్ డివైస్ పార్కు- కు - ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 30/2 భూమి 625 ఎకరాల -ఇనాం భూములు ఉన్నాయి, కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి చెందిన రైతులు 256 ఎకరాలు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రైతులందరికీ- ఓ ఆర్ సి -పట్టాలు ఉన్నాయి, మిగులు భూమి 300 పై చిలుకు ఎకరాల- భూమిని వివిధ కారణాలతో నకిలీ పట్టాలు సృష్టించి- అధికార పార్టీలో ఉన్న బడా నాయకుల అండదండలతో భూకబ్జాకు తెర తీశారు. మంగళవారం రెవిన్యూ ఆధ్వర్యంలో ప్లాట్లు నేలమట్టం చేశారు రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ భూముల్లో ఎవరైనా కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.

# చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయం : గజ్వేల్ సీఐ సైదా




గజ్వేల్ మేజర్ న్యూస్ : వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని గజ్వేల్ సీఐ సైదా నాయక్ అన్నారు. మంగళవారం ధర్మారెడ్డిపల్లి లో అదే గ్రామానికి చెందిన ప్రగతి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీఐ సైదా నాయక్ జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ముందుకురావడం అభినందనీయం అని ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర గ్రామాల నుంచి వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు య-ువత చెడు అలవాట్లకు పోకుండా గ్రామభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారు సూచించారు అందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి ఎన్నో గ్రామభివృధి కీ ఉపయోగపడు సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందికు సాగుతున్న ప్రగతి యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం శివాలయంలో ఘనంగా ఐదవ వార్షికోత్సవం

**- శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో - లక్ష తమలపాకులచేత అర్చన - 108 లీటర్ల ఆవుపాల అభిషేకం**

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రమైన కుల్చారం లోని శివాలయం (మఠం) లోగల శివలింగానికి మరియు ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఐదు సంవత్సరాల క్రితం మఠం లో గల పాత శివాలయం ఉండేది కొల్చారం శివాలయం భక్తుల మరియు దాతల చేత శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారి ఆదేశానుసారం భక్తిశ్రద్ధలతో నూతన శివాలయాన్ని నిర్మించి భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు మంగళవారం రోజున శివాలయ కమిటీ మరియు భక్త బృందం ఐదవ వార్షికోత్సవాన్ని కన్నుల పండుగ పూజలు నిర్వహించారు ప్రత్యేకంగా 108 ఆవుపాలను తెప్పించి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వాముల వారి పర్యవేక్షణలో శివలింగానికి స్వాములవారు అభిషేకం చేసి భక్తుల చేత శివలింగానికి అభిషేకము జరిపించారు శివాలయంలోని ఆంజనేయ స్వామి వారికి లక్ష తమలపాకుల చేత గ్రామ ప్రజలు భక్తులు పూజలు నిర్వహించి లక్ష తమలపాకులను స్వామివారికి అర్పించారు అనంతరం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి పాదపూజ నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు స్వామి వారి దివ్య ఉపదేశాలను విని హిందువుల గొప్పతనాన్ని తెలుసుకొని సమాజంలోని హిందూ స్త్రీల గొప్పతనాన్ని స్వామి వారు వివరించారు భారతీయ సనాతన ధర్మానికి కట్టుబడి ఉండాలని స్వామివారు భక్తులకు ఉపదేశాలు ఇచ్చారు భగవంతుని ఎదుట ఏ విధంగా ఉండాలి ఏ విధంగా పూజలు నిర్వహించాలి అని తెలియజేశారు అనంతరం భక్తులు శివాలయంలోని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులై స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థ ప్రసాదం అన్న వితరణ స్వీకరించారు ఈ కార్యక్రమం కన్నుల పండగ జరగడం ఒక విశేషం ఈ కార్యక్రమంలో వేద పండితులు దిగంబర శర్మ చంద్రశేఖర్ శర్మ మ-ణిశర్మ స్వామివారి శిష్య బృందం మరియు కొల్చారం పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ మరియు కుమారులు కొల్చారం భక్త బృందం జుల కంటి సంగమేశ్వర్ గంగసాని రాజి రెడ్డి చెన్నయ్య పెద్దపురం అశోక్ ముత్యం రఘు వడ్ల ప్రభాకర్ పాండురంగ చారి బొజ్జ వెంకటరమణ అశోక్ గౌడ్ శివ గౌడ్ చిన్న రాములు తమ్మలి సంతోష్ చౌరి గారి సుధాకర్ సంతోష్ వనమాల అనిల్ శ్రీధర్ ముత్యం ప్రవీణ్ కుమార్ పాంద్ర వెంకటేశం శ్రీను బొజ్జ వీరేశం సంపత్ రామకృష్ణ ప్రేమ్ కుమార్ బిట్ల నర్సింలు చింతల శేఖర్ మరియు జూలకంటి సంధ్య తిమ్మన్న గారి శకుంతల పుష్ప సుష్మ ముత్యం మానస పద్మ బొజ్జ విజయ. విజయలక్ష్మి వనమాల రాణి పలాట హేమలత జయంతి వనిత మరియు స్వామివారి భక్త బృందం ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.





# ముప్పిరెడ్డిపల్లి లో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

## 300 మందికి పైగా రోగులకు పరీక్షలు

రామాయంపేట మేజర్ న్యూస్బీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, వి ఎస్ టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో... మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోనీ గ్రామ పంచాయతీ భవనంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఉచిత ఆరోగ్య శిబిరానికి



అపూర్వ స్పందన లభించింది.. తూప్రాన్ వి ఎస్ టి సీనియర్ మేనేజర్ కిషోర్ కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధులతో కలిసి ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం తాము రెడ్ క్రాస్ సంస్థతో కలిసి కంపెనీ పరంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామనీ వారు తెలియజేశారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది.. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించింది.. అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య బృందంలో ఐశ్వర్యా రెడ్డి, రోనిత్ రెడ్డి, డాక్టర్ తేజస్వారి, కే అమూల్య రెడ్డి, శ్రేయ సింగ్,రమాదేవి, షాదిన్ మహాదీన్,





లిఖిత, సుమానియాతో పాటు పనులు డాక్టర్లు ఉన్నారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 300 వందల మందికి పైగా రోగులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. దంత పరీక్షలు, నరాలకు సంబంధించిన కీళ్ల నొప్పులు, దగ్గు ,దమ్ము రోగులను డాక్టర్ల బృందం పరిశీలించి%శీ%ది..

ఈ కార్యక్రమం లో మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి,మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్,కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు,దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, వంగరి కైలాసం,సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా,వి. సతీష్ రావు తో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వివోఏల ముందస్తు అరెస్ట్ పోలీస్ స్టేషన్ తరలింపు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో వివోఏలను మంగళవారం నిజాంపేట పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించాలని అధ్యక్షురాలు లలిత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏ ల సమస్యలను పరిష్కరించేందుకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. వివోఏలకు 26 వేల జీతంతో పాటు ఐడి కార్డును అందించాలన్నారు. గత ప్రభుత్వం వివోఏలను పట్టించుకోవడంలేదని ఇప్పుడున్న ప్రభుత్వమైన వివోల సమస్యలను పట్టించుకొని జీతాలను పెంచేలా చూడాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వివోఏల , కార్యదర్శి రేణుక,సునీత, రామలక్ష్మి, మంగ, నాగరాణి, సుజాత,మంజుల,కవిత, రజిత,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు సబ్సిడీపై

## వ్యవసాయ యంత్ర పరికరాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : రాష్ట్రీయ కృషి వికాస యోజన మరియు సబ్మిషన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ లో భాగంగా మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగులకు సంబంధించిన మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని ఇంచార్జ్ సహా వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండలానికి 04 బ్యాటరీతో నడిచే చేతి పంపులు మూడు తైవాన్ పంపులు ఒక రోటవేటర్ షెడ్యూల్ కులాల చెందిన మహిళ రైతులకు మాత్రమే ఒక ట్రాక్టర్ మరియు రెండు కల్టివేటర్లు ఒకటి గట్టు చేసే యంత్రాలు కేటాయించబడింది తప్పనిసరిగా మహిళా రైతులకు మాత్రమే వీరు తమ పట్టాదారు పాస్ పుస్తకం బ్యాంకు ఖాతా ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను అప్లికేషన్ ఫారంతో అందజేయాల్సి ఉంటుంది ట్రాక్టర్ స్వయం సహాయక బృందాలు గానీ రైతు మిత్ర గ్రూపులు కానీ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు మాత్రమే కేటాయించడం జరిగింది. మరిన్ని వివరాలకు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా ఇంచార్జ్ సహా వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు.

# మహిళపై అత్యాచారం – కేసు నమోదు




సంగారెడ్డి క్రైమ్ మెజర్ న్యూస్...: జిల్లాలో మంగళవారం తెల్లవారు జామున దారుణ ఘటన వెలుగుచూసింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ మహిళపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన ఘటన సంగారెడ్డి రూరల్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, కంది మండలం మామిడిపల్లి శివారులోని జాతీయ రహదారిపై దంపతులు ఆటోలో వెళ్తుండగా కొందరు వ్యక్తులు ఆటోను అడ్డుకున్నారు. భర్తను దాడి చేసి అతన్ని అడ్డుకోగా, మహిళను రహదారి పక్కకు లాక్కెళ్లి అత్యాచారం చేశారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం తరలించారు. దుండగుల గుర్తింపు కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు.

# చేర్యాలలో సీపీఐ భారీ ర్యాలీ బహిరంగ సభ

**- సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది**
**- గ్రామ గ్రామాన పార్టీ నిర్మాణానికి పునరంకితమవుదాం**
**: సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. సిపిఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాది ఖానా ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్లో భారత కమ్యూనిస్టు సిపిఐ ఆవిర్భావమై వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ వంద 100 సంవత్సరాల పోరాటాలు త్యాగాలు కలిగిన గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన ప్రజల కోసం నిలబడి, పోరాడేది ఒక్క ఎర్ర జెండా మాత్రమేనన్నారు. అనేక పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినట్టు చరిత్ర చెబుతుంది భారత కమ్యూనిస్టు పార్టీ నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఒకే ఒక్క పార్టీ కమ్యూనిస్టు సిపిఐ మాత్రమేని, ఈ ప్రపంచంలో సూర్య ,చంద్రాదులు ఉన్నంతవరకు ఎర్రజెండా ప్రజల కోసం జీవిస్తూ ఉంటుంది. జాతీయ ఉద్యమంలో బ్రిటిష్ పాలకుల నుంచి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిందన్నారు. హైదరాబాద్ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి పేదల పక్షాన వెట్టి చాకిరిని రూపుమాపి దున్నేవాడికే భూమి కావాలని జరిగిన పోరాటాటంలో 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని 5 వేల గ్రామాలు రాజరికం పాలన నుండి విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాలు భూమి పేదలకు పంచిన పోరాట ఘట్టం చరిత్రలో నిలిచిందన్నారు. పార్లమెంట్ బ్యాంక్ జాతీయ మైనవని భూసంస్కరణల కార్మికుల అనుకూలమైన చట్టాలు రూపకల్పన తదుపరి కాలంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గృహహింస చట్టం, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు ఇంకా అనేక చట్టాలు సిపిఐ సహకారంతో నే జరిగాయని గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు పేదల బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా పేద, కార్మిక, రైతుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులను సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, జాగిరి సత్యనారాయణ, ఎడల వనేష్, కిష్టాపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, గూడ పద్మ, రామగల్ల నరేష్, పిల్లి రజిని, పొన్నబోయిన మమత, ఉడుత సత్యనారాయణ, పొన్నబోయిన మహేందర్, శివలింగు కృష్ణ, కత్తుల భాస్కర్ రెడ్డి, గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, కేశిరెడ్డి బాల్రెడ్డి, కొమ్ముల భాస్కర్, గజబింకర్ బన్సిలాల్, స్వర్గం రాజేశం, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, శెట్టె శ్రీకాంత్, తుప్పతి రాజు, కదారి కనకయ్య, ఎర్ర అశోక్, కోయినేని వినయ్ కుమార్, చేర్యాల స్వామిదాసు, మిట్టపల్లి సుధాకర్,గజ్జల సురేందర్, మల్లం అంజయ్య, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అభివృద్ధి శూన్యం

## - పండుగలకు లైట్లేస్తే సరిపోదు : అభివృద్ధితోనే ప్రగతి: మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి



సంగారెడ్డి మెజర్ న్యూస్ : "పండుగలు చేసి రోడ్లకు లైట్లు వే సినంత మాత్రాన లీడర్ కాదు, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలి" అంటూ బీఆర్ఎస్ నేత, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

**14 లక్షల 42 వేల చెక్కుల పంపిణీ**

మొత్తం 42 మందికి రూ.14 లక్షల 42 వేల విలువైన సీఎంర్ఫ్ చెక్కులు అందజేశారు. లబ్దిదారులు చెక్కులు అందుకున్న తర్వాత ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, "ఎమ్మెల్యే ఉన్నా లేకున్నా చింత ప్రభాకర్ సీఎంర్ఫ్ చెక్కుల మంజూరుకు కృషి చేశాడు. గత ప్రభుత్వంలో సంగారెడ్డి అభివృద్ధి కోసం రూ.75 కోట్లు మంజూరు చేయగా, ఈ ప్రభుత్వం రూ.40 కోట్ల నిధులను రద్దు చేసి పట్టణ అభివృద్ధిని అడ్డుకుంది" జగ్గరెడ్డి అని మండిపడ్డాడు.

**డబ్బులు మింగుడు తప్ప "కాంగ్రెస్ చేసింది శూన్యం"**

"గతంలో ఎమ్మెల్యే లేకున్నా కార్పొరేషన్ చైర్మన్గా చింత ప్రభాకర్ నియోజకవర్గానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశాడు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదు" బైపాస్ రోడ్డు కు 12 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని జిహెచ్ఎంసి అధికారులతో హడా విడి చేసి హైదరాబాద్ కి పరిమితమయ్యాడని విమర్శించారు. "సీఎం తన నియోజకవర్గానికి వెయ్యి కోట్లు తీసుకుపోతే, సంగారెడ్డికి ఎన్ని కోట్లు తెచ్చారో చెప్పాలి. అభివృద్ధి చేయకుండా పండుగలు చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. పండుగలు చేసినంత మాత్రాన అభివృద్ధి జరగదు" అని ఘాటుగా వ్యాఖ్యానించాడు.

**ఉద్యమ బాటలోకి బీఆర్ఎస్**

"స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో మంజూరు అయిన నిధుల విడుదలపై చలనం చూపటం లేదు. త్వరలో చింత ప్రభాకర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ సమస్యలపై ఉద్యమం చేపడతాం" అని స్పష్టం చేశాడు. డంపింగ్ యార్డ్ సమస్యతో పాటు నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, విఠల్, గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్ర పూజా



కార్యక్రమంకౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కరపత్ర పూజా కార్యక్రమం మంగళవారం నాడు దేవాలయంలో ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పూజ చేయించి ప్రారంభించడం జరిగింది. ఉగాది పండగను పురస్కరించుకొని ఈ నెల 30 వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి పేర్కొంది. వెల్మకన్న గ్రామంలో జరిగే ఉగాది జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకుని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి నవీన్ కుమార్, ఆలయకమిటి అధ్యక్ష ఉపాధ్యక్షులు కమిటి సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు, భజన మండలి పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఈనెల 27న
## పశువుల సంత వేలం పాట



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో ఈనెల 27 గురువారం పశువుల సంత వేలంపాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19న పశువుల వేలంపాట ప్రభుత్వం నిర్ణయించిన కంటే తక్కువ రావడం వల్ల మళ్లీ ఈనెల 27 గురువారం నిర్వహిస్తున్నట్లు 2025 26 వరకు వర్తిస్తుందని పేర్కొన్నారు.

# జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు
## -మెదక్ జడ్పీ సీఈవో ఎల్లయ్య



రేగోడు మేజర్ న్యూస్: జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని మెదక్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య అన్నారు. తాగునీటి సమస్య రాకుండా అధికారులకు ఆదేశించారు. మంగళవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పిసిఓ తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల రోల్ మోడల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధి హామీ పనులు అడిగినవారికి పనులు కల్పిస్తామని, పనులు చేసిన వారందరికీ కూలీ డబ్బులు సకాలంలో వచ్చే విధంగా కృషి చేస్తామని జెడ్పిసిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రంగాచారి, ఎంపీడీవో సీత రావమ్మ , సూపర్ డెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధికి నిధులు కేటాయించాలి
## : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు గ్రామీణ ప్రాంతాలలోని పల్లెలకు నిధులు కేటాయించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీ లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల సమస్యలపై మాట్లాడారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలంటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తుందని కాని పల్లెల అబివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు. పల్లెల అబివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు
# బ్యాంకింగ్ సేవలపై అవగాహన



రామయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండలం నగరం తాండ గ్రామంలో వీడ్స్ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం హావేలీ ఘనపూర్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ మరియు బ్యాంకింగ్ సేవల గురించి డిజిటల్ బ్యాంకింగ్ గూర్చి అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ మరియు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం చెందిన కౌన్సిలర్స్.నరేష్ కుమార్ నరేష్. వంశీ ఆద్వర్యంలో ఉపాధి హామీ కార్మికులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎన్ ఆర్ జి ఎస్ సీనియర్ మేట్ గోపి మరియు గ్రామ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి : సిద్దిపేట ఏసిపి మధు

సిద్దిపేట:మేజర్ న్యూస్: మతసామరస్యాన్ని పాటించాల్సిన అవసరం,భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు సిద్దిపేట ఏసీపీ మధు. ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవోస్ భవన్ లో మంగళవారం పీస్ కమిటీ శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి మధు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా ఫరిడవిల్లుతుందని జాతి,మతం, కులం,వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు.ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు,కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియచేయాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేస్తున్నారని అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు.అన్ని మతాలను,కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమన్నారుతప్పు చేసిన వారిని చట్టం తప్పకుండా శిక్షిస్తుందన్నారు.ముఖ్యంగా యువతతో తల్లిదండ్రులు పెద్దలు సత్సబంధాలు కలిగి ఉండాలని తెలిపారు.భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.యువత ఆలోచన పెంచుకోవాలని ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయన్నారు.శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు.సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు హిందూ,ముస్లింలు శాంతి కాముకులని కొనియాడారు. సిద్దిపేట ఎన్నో రంగాలలో ఆదర్శంగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించవలసిన అవసరం ఉందన్నారు.

సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచి వేయాలని తెలిపారు.సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు.స్కూల్ లలో కాలేజీలలో సోషల్ మీడియా సైబర్ నేరాలు,చట్టాల గురించి పోలీసులు,షీటీమ్ సిబ్బంది అధికారులు ప్రతిరోజూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ˘యువతకు ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో సోషల్ మీడియా తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మతాలకు అతీతంగా బ్రతకడం మన సమాజ అభివృద్ధికి చాలా ముఖ్యమని తెలిపారు.సోషల్




మీడియాలో మతాలను,కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుల పెద్దల దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో ఇతరులను వేధించే భావజాలాలను వక్రీకరించే యువతను కొంతమందిని గుర్తించడం జరిగిందని వారి తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు.ఆదర్శవంతమైన సమాజాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు ఇతర అధికారులు హిందూ,ముస్లిం కుల పెద్దలు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాల్లో హిందూ ముస్లింలు అన్ని పండుగలు కలిసి చేసుకుంటామని ఎవరికి ఏ ఆపద వచ్చినా వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం,ఆర్థిక సహాయం చేయడం ఒక అలవాటుగా ఉందని తెలిపారు.మతాలకు కులాలకు అతీతంగా బతకడం సిద్దిపేట పట్టణ ప్రజల ఆనవాయితని తెలిపారు.హిందూ ముస్లిం భాయి భాయి గా ఉంటూ ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందన్నారు.ఒకరికొకరం గౌరవించుకుంటూ అన్నదమ్ముల వలె కలిసి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐలు వాసుదేవరావు, ఉపేందర్,విద్యాసాగర్, వివిధ సంఘాల నాయకులు
అయిత బాలరాజేశం,జనార్ధన్, బొమ్మల యాదగిరి,బైరి శంకర్, రాజారాం,ఎజాజ్ హైమద్,అత్తు ఇమామ్,జావిద్,ఖలీమ్,గౌస్ ఉద్దీన్,మొహిజ్,కృష్ణ కలేబ్,జెర్మియా,సైమాన్ తదితరులు పాల్గొన్నారు.

# డెవలప్మెంట్ కు అడ్రస్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్: వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మెదక్ జిల్లాకు చెందిన రాజకీయ నాయకురాలు. సునితా లక్ష్మారెడ్డి భర్త వి. లక్ష్మారెడ్డి గోమారం గ్రామ సర్పంచిగా, జడ్పీటీసి సభ్యుడిగా పనిచేశారు.ఈమె ఏప్రిల్ 5, 1968న జన్మించింది. బీఎస్సీ వరకు అభ్యసించింది. సంతానం శ్రీనివాసరెడ్డి శశిధర్ రెడ్డి .ఆమె 08 జనవరి 2021లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తొలి ఛైర్ పర్సన్గా భాధ్యతలు చేపట్టింది.సునీత లక్ష్మారెడ్డి 1999, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నర్సాపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై, 2009లో వై.యస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో చిన్ననీటి వనరుల శాఖ మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత రోశయ్య మంత్రివర్గంలో కొనసాగి, 2010లో కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమం, స్వయం సహాయక సంఘాలు, ఇందిరా క్రాంతి పథం, పింఛన్ల శాఖ మంత్రిగా విధులు నిర్వహించింది. ఆమె 2004 నుంచి 2009 వరకు శాసనసభ మహిళా శిశు సంక్షేమ కమిటీ చైర్పర్సన్గా పని చేసింది. 2014లో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవిర్భవించిన అనంతరం 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సునీతా లక్ష్మారెడ్డి 2019, ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరింది.వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని 2020 డిసెంబర్ 28న తెలంగాణ మహిళా కమిషన్ చైర్పర్సన్గా నియమితురాలైంది. సునీతా లక్ష్మారెడ్డి 08 జనవరి 2021లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తొలి ఛైర్ పర్సన్గా భాధ్యతలు చేపట్టింది.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి పేరును ఖరారు చేస్తూ 2023 అక్టోబర్ 25న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకొని ఆమెకు బీఫామ్ అందచేశాడు. వాకిటి సునీతా లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ పదవికి అక్టోబర్ 26న రాజీనామా చేయగా ఆమె రాజీనామాను ఆమోదిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసింది. నర్సాపూర్ కాంసెన్సీ లో బలమైన లీడర్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఈమెకు మెదక్ జిల్లాలో పలుకుబడి తోపాటు అభిమానులు చాలా ఉన్నారు ఏదైనా పని అవసరం ఉంది వెళితే తప్పకుండా చేసి పెట్టే నాయకురాలు సునీత లక్ష్మారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు కొల్చారం మండలానికి ఎన్నో డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు ఈరోజు కొల్చారం గురించి చాలా చోట్ల తెలుస్తుందంటే ఈమె ఒక కారణం చిన్న మండల్ అయినప్పటికీ నమ్మిన కార్యకర్తలకు అభిమానులకు అండగా ఉంటుంది కొల్చారం మండలం లోని పొతంశెట్టిపల్లి టీ జంక్షన్ ఆవరణలో డెవలప్మెంట్ ముఖ్య కారణం ఇప్పటి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మంత్రిగా ఉన్నప్పటి రోజుల్లో పొతంశెట్టిపల్లి మెయిన్ రోడ్ నుంచి ఏడుపాయల దేవస్థానానికి మూడు బ్రిడ్జిలు నిర్మించి ఆమె ప్రత్యేకతను చాటుకున్నారు ఈ బ్రిడ్జి లేనప్పుడు హైదరాబాద్ నుంచి ఏడు-పాయలకు వచ్చే భక్తులకు చాలా ఇబ్బందికరంగా ఉండేది చుట్టూ తిరిగి వెళ్లే పరిస్థితి ఉండేది ఈ బ్రిడ్జి నిర్మాణం చేసినప్పటి నుంచి వచ్చి పోయే భక్తులకు అన్ని సౌకర్యాలతో పాటు దూరం కూడా తగ్గింది ఈ చుట్టూ ఉన్నటువంటి గ్రామాలు డెవలప్మెంట్ కు ముఖ్య కారణం గా మారింది అప్పాజీపల్లి లో ఉన్నటువంటి గ్రామస్తుల పొలాలు ఈ బ్రిడ్జి ప్రాంతంలో ఉన్నందువలన వారి పొలాలకి చాలా డిమాండ్ రావడంతో అప్పాజీపల్లి గ్రామస్తులు డెవలప్మెంట్ చాలా జరిగింది ఇప్పుడు అప్పజిపల్లి ఒక పెద్ద సిటీగా కనబడుతుంది.

# నడి రోడ్డుపై ఆగిపోయిన పోలీసుల జీపు



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని వట్టిపల్లి- గట్టుపల్లి మధ్య ,వాగు దగ్గర మెయిన్ రోడ్డుపై పోలీసుల జీపు ఆగిపోయినది .ముంగటి చక్రంల ఎక్సెల్ విరిగిపోవుట చేత ఆగిపోయినది .డ్రైవర్ గా ఉన్న కానిస్టేబుల్ ,చాకచక్యంగా జీపు బోల్తాపడకుండా జాగ్రత్తపడినారు. ప్రమాదము తప్పినది. ప్రయాణిస్తున్న కానిస్టేబుల్స్ సురక్షితంగా ఉన్నట్లు ,ఏఎస్ఐ సుధాకర్ తెలిపినారు.

# పల్లెల్లో సమస్యలు ఉండొద్దు

## : అధికారులకు డిపిఓ ఆదేశం



మునిపల్లి మేజర్ న్యూస్ : గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య లేకుండా చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని జిల్లా పంచాయతీ కార్యదర్శి సాయిబాబా అన్నారు. మంగళవారం నాడు మండలంలోని బుదేరా, పెద్దగోపులారం, పోల్కంపల్లి గ్రామాలను సందర్శించి పారిశుధ్య పనులు, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు ఉండకుండా అధికారులు చూడాలని ఆదేశించారు. అలాగే 100శాతం ఎల్ఆర్ఎస్ పేమెంట్స్ చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో హరి నందన్ రావు, ఎంపీ ఓ అండాలమ్మ, పంచాయతీ కార్యదర్శులు నాగలక్ష్మి, అక్తర్, రవి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ మహిళాడిగ్రీ కళాశాలలో

## విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షల నిర్వాహణ



గజ్వేల్ మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లోని స్థానిక ప్రభుత్వ మహిళాడిగ్రీ కళాశాలలో గజ్వేల్ లో హెల్త్ క్లబ్, జంతుశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఈశ్వరసాయి నర్సింగ్ హెూమ్ గజ్వేల్ వారి సహకారంతో 200 మంది విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అని త అబ్రహం అధ్యక్షత వహించగా డాక్టర్ ఏ.శైలజ, గైనకాల జిస్టు విద్యార్థినులను ఉద్దేశించి, మహిళలలో హిమోగ్లోబిన్ ప్రాముఖ్యత దాని తగ్గుదల వలన కలిగే సమస్యలు, సమతుల ఆహార ప్రాముఖ్యత, పాటించవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, హెల్త్ క్లబ్ కన్వీనర్ వి.శ్రీలత, ఐక్యుఏసి కో-ఆర్డినేటర్ ఎమ్.ఎమ్.లక్ష్మి, అకాడమీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజు, టిఎస్కెసి కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.ఉమారాణి, డాక్టర్లు మురళీదర్, బాలచంద్రం, సిహశ్రీచ్, శోభారాణి, ఆర్.సునీత, పి.జ్యోతి, ఎన్.శ్రీలత ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# 172 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



అందోల్ మేజర్ న్యూస్: 172 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జోగిపేట ఆర్డిఓ పాండు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ విష్ణు సాగర్ లు లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులను అందించారు. కళ్యాణ లక్ష్మి 153, షాదీ ముబారక్ 19 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్సాని పల్లీ పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ సర్పంచులు మధుసూదన్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, అశోక్, శివ శంకర్ గౌడ్, రాజేశ్వర్గౌడ్, మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్, మాజీ డైరెక్టర్ అశోక్, నాయకులు అశోక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.